సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 62 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 21.06.2025









**ఆరోగ్యమే.. మహాబాగ్యం..** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికి యోగా ఒక సాధనమని, వాకింగ్, యోగా మెడిటేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఏఎస్పీ పండరీ చేతన్ నితిన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగ ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా భారతీయ సంస్కృతిలో ఓ భాగమన్నారు. వాకింగ్, యోగా ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయనన్నారు.

## ఆరోగ్యమే.. మహాభాగ్యం

- ఉత్సాహంగా యోగా డే
- ఆసనాలు వేసిన అధికారులు








## సాయంత్రానికి సెటిల్‌మెంట్!

- ఉదయం ఆరోపణ.. సాయంత్రం ఒప్పందం
- అధికారుల పవర్ తోనా.. మీడియా భయం తోనా!
- కొలిక్కి వచ్చిన భూ వివాదం

2వ పేజీ



2వ పేజీ

## కొండా మురళి వ్యాఖ్యాలు సరికాదు

- మచ్చలేని నాయకుడు కడియం
- టీపీసీసీ కార్యదర్శి కంచె రాములు



# ‘కొండా’ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- మచ్చలేని నాయకుడు కడియం
- టీపీసీసీ కార్యదర్శి కంచె రాములు

**జనగామ, మన చౌరాస్తా :** మచ్చలేని నాయకుడు కడియం శ్రీహరిపై కొండా మురళి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీపీసీసీ కార్యదర్శి కంచె రాములు అన్నారు. కొండా మురళి వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖడిస్తున్నట్టు ప్రకటించారు. శుక్రవారం జనగామలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఉంటూ తన సొంత పార్టీ నాయకులపై కొండా మురళి చేసిన వ్యాఖ్యలను ఎవరూ సహించరన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎంగా, మంత్రిగా, నాలుగు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు ఎమ్మెల్సీగా, ఒకసారి ఎంపీగా సుదీర్ఘ అనుభవం ఉన్న నేత, మచ్చలేని మనిషి అయిన కడియం గురించి మాట్లాడే అర్హత కొండా దంపతులకు లేదన్నారు. పార్టీ మార్పుల గురించి వారు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. వైఎస్ హయాంలో కాంగ్రెస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన కొండా సురేఖ, మురళి తెలంగాణ ఏర్పాటు తర్వాత ఎన్ని పార్టీలు మారారో అందరికీ తెలుసు అన్నారు. చివరకు మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి మంత్రిగా పనిచేస్తున్న సరేఖ ఆమె భర్త మురళి సొంత పార్టీ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.



మన చౌరాస్తా
Mana Chourasta 21.06.2025 శనివారం

# సాయంత్రానికి సెటిల్‌మెంట్!

- ఉదయం ఆరోపణ.. సాయంత్రం ఒప్పదం
- అధికారుల పవర్ తోనా.. మీడియా భయం తోనా!
- కొలిక్కి వచ్చిన భూ వివాదం




**జనగామ, మన చౌరాస్తా :**

‘మేం కష్టపడి కొనుక్కున్న ప్లాట్లను మాకు కాకుండా చేస్తున్నరు.. ఇల్లు కట్టుకుందామంటే ఇబ్బందులు పెడుతున్నరు.. సెటిల్‌మెంట్‌కు రావాలని కొందరు కాంగ్రెస్ లీడర్లు ఒత్తిడి చేస్తున్నరు..’ అంటూ కలెక్టరేట్ మెట్లు ఎక్కి మీడియా ముందుకు వచ్చిన బాధితులకు సాయంత్రానికి ఒప్పదం కుదిరింది. ఇది అధికారుల పవర్‌తో జరిగిందా..! లేదా మీడియా భయంతో జరిగిందా..! తెలియదుగానీ మొత్తానికి సెటిట్‌మెంట్ అయ్యిందట రాజా..!

## అసలు కథ ఇది..

జనగామ పరిధిలోని శామీర్ పేట గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 125/D3లో బాధితులు బానోతు రవి, బానోతు భిక్షపతి, నక్క సురేందర్, నక్క శాంభవి 2015లో 168 గజల చొప్పున ప్లాట్లను కొనుగోలు చేసి కంచె వేసుకున్నారు. జనగామ ప్రాంతానికి చెందిన మంగ బాలరాజు అనే వ్యక్తి కంచెను ధ్వంసం చేసి జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్‌తో సెటిల్‌మెంట్‌కు చేసుకోవాలని చెప్పటినట్టు బాధితులు పేర్కొన్నారు. న్యాయంగా ఉన్న మా ప్లాట్లను సెటిటిల్‌మెంట్ చేసుకోవడం ఏమిటని వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో బాధితులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ ఫిర్యాదు చేసేందుకు వచ్చి మీడియా ముందు గోడును వెళ్లబోసుకున్నారు. జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ తమను ఇబ్బందులు పెడుతున్నాడంటూ ఆరోపణలు చేశారు. ఆ వీడియోలు కాస్తా వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టాయి. అయితే కలెక్టర్ ఆదేశాలతో సదరు ప్లాట్లను ఆర్డీవో గోపీరాం వెళ్లి పరిశీలించారు. అంతే ఏం జరిగిందో ఏమో గానీ సాయంత్రానికి సదరు బాధితులు ఇరువర్గాలకు ఒప్పదం కుదిరినట్టు రాసుకున్న పత్రాలు మీడియాకు రిలీజ్ చేశారు.




## నాపై కుట్ర చేస్తున్నరు




**వారు చెబుతున్న ప్లాట్లకు నాకు ఎలాంటి సంబధం లేదు. కనీసం వారిని ఎప్పుడు చూడలేదు. కావాలనే నాపై కుట్ర చేస్తున్నరు. నాపై ఆరోపణలు చేసిన వారి వెనుక కొందరు రాజకీయ నేతలున్నట్టు తెలసింది. ఏది ఏమైనా తప్ప చేసిన వారు భయపడాలి. నేను ఏ తప్ప చేయలేదు.**

*- బనుక శివరాజ్ యాదవ్,*
**జనగామ మార్కెట్ చైర్మన్**



## దరఖాస్తు గడువు పొడిగింపు

**జనగామ, మన చౌరాస్తా :** వికలాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసేందుకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోరిన దరఖాస్తు గడువును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించినట్టు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన దివ్యంగులు https://tgobmms.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 27వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించవచ్చునని తెలియజేశారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జనగామలో కార్యాలయ పనివేళ్లలో సంప్రదించాలని దివ్యాంగుల టోల్ ఫ్రీ నెంబర్ 155326కు సంప్రదించాలన్నారు.



## హెచ్‌ఎంకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం పసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎంను డీఈవో భోజన్న ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆయన పసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పుస్తకాలు, దుస్తుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.కృష్ణ తన కుమారుడు గరుడ స్కందను ఒకటో తరగతిలో చేర్పించినందుకు హెచ్‌ఎంను అభినందించి సన్మానించారు. హెచ్‌ఎం కృష్ణ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.నేత, జి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో అగ్నప్రమాదం



**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని 15వ వార్డు సంజయ్ నగర్ కాలనీలో అగ్ని ప్రమాదం జరిగింది. వార్డుకు చెందిన మాయ మహేష్, స్వప్న దంపతులు పని కోసం వెళ్లగా ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో రెండు తులాల బంగారం, లక్ష రూపాయల నగదు, రూ.60 వేల విలువ చేసే కుట్టు మిషన్లు పూర్తిగా బూడిదయ్యాయి.



# జనగామకు రెండు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా.. నియోజకవర్గాలలో అడ్వన్డ్స టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఇందులో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి అలాగే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఈ సెంటర్లు మంజూరయ్యాయని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ఎన్సీవీటీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన



జనగామ, మన చౌరాస్తా : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ (నల్సా) డీఏ డబ్ల్యూఎన్ డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని గవర్నమెంట్ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విక్రమ్ మాదక ద్రవ్యాలు ఎలా తయారవుతాయి, అవి మనుషులపై ఎలా ప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వి.కృష్ణమూర్తి, టీచర్లు పాల్గొన్నారు.






# పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**వరంగల్, మన చౌరాస్తా :** ఆటోనగర్‌లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో ఎంజీఎం అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీపీ యూనిట్) డాక్టర్.ఎం.యశస్విని ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశస్విని మాట్లాడుతూ విద్యార్థులందరికి ఆరోగ్యంపై అవగాహన కల్పించామని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి ఆహారం, గుడ్లు, పాలు తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్కూల్ సూపరిటెండెంట్ శ్రీదేవి, ఎంజీఎం హాస్పిటల్ పీపీ యూనిట్ సూపర్ వైజర్ నర్మద, ఏఎన్ఎం ప్రేమలత, రామ రాజేష్ ఖన్నా, ఆశ కార్యకర్త నాగమణి, జి.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ ఆధ్వర్యంలో పోచంపల్లి జన్మదిన వేడుకలు

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రగతి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బచ్చన్నపేట యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు తదితరులు శ్రీనివాస్ సన్మానించారు.

# జర్నలిస్ట్ మురళికి శుభాకాంక్షలు



**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచన్నపేట సీనియర్ జర్నలిస్ట్ తేకంటి మురళి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బచన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విధ్యనాథ్, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, చిలుముల భాస్కర్, ఉపేందర్, మోహన్ గౌడ్, సందీప్, రాజు పాల్గొన్నారు.

## ఒంటికి యోగా..
## మంచిదేగా..






**'మన చౌరాస్తా'** తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

# సెల్ : 9676400812